20న భవన నిర్మాణ కార్మిక ఛలో విజయవాడ

విశాలాంధ్ర-కడప రూరల్ : జూన్ 20న ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై విజయ వాడ లో మహా ధర్నాకు వేలాదిగా తరలి రండి ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దే.మద్దిలేటి కార్మికులకు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలి ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దే.మద్దిలేటి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కడప నగరంలోని ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర సమితి ఆధ్వర్యంలో సంధ్యా సర్కిల్తో పాటు వివిధ సెంటర్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల కు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కడప జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగన్న, నగర నాయకులు ధనుంజయ్, రఘు, పెద్ద పులికొండ, బాలుడు, నారాయణ, ధనుంజయ, బలరాము డు, కారప్ప, రాముడు, రాంమంజిని, రాజు, రంగస్వామి,పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం గునిశెట్టి సాయికుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వంపై ఆధారపడకుండా తన సొంత కాళ్లపై నిలబడి తాను ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పిస్తున్న గునిశెట్టి సాయికుమార్ ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత 2006లో శ్రీ సాయి టెక్నాలజీస్ పేరుతో టెక్నాలజీలోకి అడుగు పెట్టానన్నారుజ 2008లో ప్రభుత్వ సహకారంతో రాజీవ్ యువశక్తి పథకం క్రింద వ్యాపారాన్ని మరింత ఉధృతం చేసి కెనాన్, ఎప్సాన్, టీవీఎస్, హెచ్పి, డెల్, లెనోవో, ఏసర్ కంపెనీలకు సంబంధించిన ఆథరైజ్డ్ డీలర్గా స్థిరపడ్డాను అన్నారు. భవిష్యత్తులో గునిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమా లు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో ప్రారంభిస్తానని తెలిపారు. అంతేకాకుండా నాపై నమ్మకం ఉంచి అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నన్ను ఎన్నుకోవడం సంతోష దగ్గ విషయం అన్నారు. ఎలెక్ట్రానిక్ వస్తువులలో ప్రధానమైన కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర వస్తువుల అమ్మకం, రిపేర్లు చేసేందుకు రాజీవ్ పార్కు రోడ్డులోని శ్రీబాలాజీ టవర్సులో వ్యాపారాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నేను అందరికీ అందుబాటులో ఉండి తన సేవా గుణాన్ని చాటుకోవాలన్న తపన ఉంది అన్నారు. తనపై నమ్మకంతో అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన పద్మశాలి భవన్ లో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షులు ప్రతమేష్ కోతేలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని, అందరికీ అందుబాటులో ఉండి మంచి పేరు తెచ్చుకోవాలన్న ఆశయంతో ఉన్నానని సాయికుమార్ తెలిపారు.

చలివేంద్రాల్లో నీటిని నింపిన పోలీసు సిబ్బంది

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-అట్లూరు : గత రెండు రోజుల క్రితం 'తూతూ మంత్రంగా చలివేంద్రాలు' అనే శీర్షికన విశాలాంధ్ర దినపత్రికలో వార్త ప్రచురిత మైంది. ఈ వార్తకు స్పందించిన అట్లూరు పోలీసులు సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రాల్లో నీటిని నింపారు. దీంతో ప్రజలకు, బాటసారులకు, పాదాచారులకు ఉపయోగ కరంగా మారింది. దీంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ విశాలాంధ్ర దినపత్రికను అభినందించారు.

శిల్పారామంలో సందడే సందడి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక శిల్పారామంలో ఆదివారం సందడి నెలకొంది. ఆదివారం సాయంత్రం సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. పులివెందుల ఎస్ఆర్ డ్యాన్స్ స్కూల్ మాస్టర్ శబరిష్ శిష్య బృందం ఆధ్వర్యంలో క్లాసికల్, జానపదం మరియు వెస్ట్రన్ నృత్యలతో అలరించారు. ఈ సందర్భంగా ఏకదం తాయ వక్రతుండాయ, ఓరి మగడా వయ్యారి మగడా, పుష్పాంజలి, భరత వేదముగ నిరత నాట్యముగ కదిలిన పదమిది ఈశ, చమ్కీల అంగీలేసి ఓ వదినే, పాటకు ప్రాణం పల్లవి అయితే, అల్లెగ్రా అల్లెగ్రా, నీలాకాశంలో మెరిసే చంద్రు డివి, ముసుగు వెయ్యొద్దు మనసు మీద,అహ అల్లరి అల్లరి చూపులతో ఒక గిల్లరి మొదలాయే తదితర పాటలకు నృత్య ప్రదర్శనలకు ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పులివెందుల మహేష్, హరి, సీనియర్ మూవీ కొరియోగ్రాఫర్ శర్వన్ నృత్య శిక్షకుడు శబరిష్, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకున్న లోకేష్ విమర్శించాలి: వైసీపీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పేదల భూములు ఉన్న వారిపై ఉందని చెప్పడంలో తెలుగు దేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్కు తగునా అని వైఎస్సార్సీపి జిల్లా కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. జూన్ 12 బద్వేల్ లో యువ గళం కార్యక్రమంలో పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో సర్వేనెంబర్ 916లో 24 ఎకరాల చిల్లరలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి ఆక్రమణలో ఉందని చెప్పడం నారా లోకేష్ అవివేకానికి నిదర్శనం అన్నారు. స్థానిక నాయకులు స్క్రిప్టు రాస్తే అది ఏమాత్రం తెలుసుకోకుండా వేరాది మంది ప్రజల్లో చదవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఆ సర్వే నెంబర్లు బైరి పులయ్య, జంగం రెడ్డి, భాష, జల్లి వెంకటస్వామి, కడిమాండ్ల గురువిరెడ్డి, కాడిమండ్ల వెంకట రెడ్డి, కొండా లక్ష్మారెడ్డి, చెరుకూరి మనోహర్, చిరుకూరి కరుణాకర్ తదితరులు 15 ఎకరాల్లో పత్తి పంట సాగు చేసుకుంటున్నారు. మిగతా భూములలో పశువుల కోసం బొప్పి సాగులో ఉన్నారు. ఇటువంటి తరుణంలో ఎటువంటి సంబంధం లేని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాపరెడ్డి పై బురదజల్లే దురుద్దేశంతో ఆయన పేరుమీద ఉందని చెప్పడం లోకేష్ అవివేకానికి నిదర్శనం అన్నారు. కేవలం స్థానిక నాయకులు రాసిచ్చిన స్క్రిప్టును బట్టి పట్టి ఇతరులపై బురదజల్లిపోవడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడితే సబవుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రవి, జంగం రెడ్డి సాగులో ఉన్న రైతులు మాట్లాడుతూ మా భూములను చిత్త విజయ ప్రతాప్ రెడ్డి ఆక్రమణలో ఉందని చెప్పడం నిజం లేదని 1980 నుండి మేము ఈ భూములలో సాగు చేసుకుంటూ మా జీవనం సాగిస్తున్నామన్నారు. కేవలం రాజకీయ స్వార్థాల కోసం మమ్ములను వాడుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని వారు పేర్కొన్నారు.

బిజెపి మత విద్వేషాగ్నిలో ఉత్తరాఖండ్, మణిపూర్: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రం, మణిపూర్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యం లో హిందూత్వ మతోన్మాదం పేరిట అసాంఘిక శక్తులు, అరాచక సమూహాలు, అల్లరి మూకలు స్వైర విహారం చేస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆరోపించారు. ఉత్తరాఖండ్ మణిపూర్ రాష్ట్రాల ప్రజలను రక్షించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమీషా ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉత్తరాఖండ్లోని అదే పార్టీ ప్రభుత్వం సంయుక్తంగా కుట్రకు పాల్పడి అక్కడి ముస్లింల ను అణచివేసే చర్యలు చేపడుతున్నాయని ఆరోపించారు. కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తరాఖండ్లో 2017 వ సంవత్సరం నుండి అక్కడి ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ఆధ్వర్యంలో ముస్లింలపై దాడులు చేయిస్తూ అరాచక పాలన చేస్తున్నారని విమర్శించారు. అలాగే మణిపూర్ రాష్ట్రంలో అక్కడి బిజెపి ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ అల్లరి మూకలు సంయుక్తంగా కలిసి మైతి, కుకీ అనే తెగల మధ్య రేపిన చిచ్చు వల్ల ఆ రాష్ట్రం తగలబడు తోందని ఆవేదన వ్యక్తం చేశారు . ఫలితంగా మణిపూర్ రాష్ట్రంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రుల ఆస్తులు, నివాసాలు కూడా అల్లరి మూకల దాడిలో దహనం అవుతున్నాయన్నారు. ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల్లో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, అందువల్ల ఆ రెండు రాష్ట్రాల్లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ అత్యంత అసమర్థుడైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరో అవివేకి , అసమర్థుడైన హోం మంత్రి అమీషా తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలోని మానవ హక్కుల కమిషన్ కేంద్ర మైనార్టీస్ కమిషన్ ఎస్సీ ఎస్టీ కమిషన్ స్వయంగా జోక్యం చేసుకొని స్వతంత్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓబిసి కడప జిల్లా చైర్మన్ చిన్న కులయప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈనెల జూన్ 27 నుండి 30 వరకు గుంటూ రులో జరిగే రాష్ట్రస్థాయి యువజన విద్య వైజ్ఞానిక సాంస్కృతిక సమ్మేళన శిక్షణ తరగతులను జయప్రదం చేయా లని అన్నమయ్య జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకు లకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యువతలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని మేల్కొల్పడానికి ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలను కొనసాగి స్తుందన్నారు. ఆరోగ్యం పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేటు వైద్యశాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కళ్యాణ్, అధ్యక్షులుగా సుధీర్, కమిటీ సభ్యులు జాన్, దివాకర్, విజయ్, మహమ్మద్, దిలావర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా స్థానిక మరియా పురం ఎస్.బి.ఐ. కాలనీలో గల పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు రక్త దాతలను ఖూన్ క రిస్తా సంస్థ ఘనం గా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఖూన్ క రిస్తా అధ్యక్షులు తారీఖ్ అలీతో పాటు ఫరీద్బాష ఎం.ఎమ్ హాస్పిటల్స్, విజయ్ కుమార్ ఐ.పి.ఎల్. క్రికెటర్, సయ్యద్ గౌస్ పీర్ పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ వెంకట్ రెడ్డి బోగా పార్వతమ్మ బ్లడ్ సెంటర్ ముఖ్య అతిథిగా పాల్గొని రక్త దాతల సేవలను గొప్పగా కొనియాడారు. సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ ఈ దాతలు రక్తాన్ని దానం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతూ మనందరికీ ఆదర్శంగా నిలిచారని పొగిడారు. ఆతర్వాత రక్త దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాదాపు వంద మంది రక్త దాతలు పాల్గొన్నారు.

తులసిరెడ్డితో కుంచం బేటీ

విశాలాంధ్ర-వేంపల్లె: పీసీసీ మీడియా చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డితో రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి ఆదివారం వేంపల్లెలో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాయల సీమలో నెల కొన్న సమస్యలను తులసిరెడ్డి దృష్టికి కుంచం తీసుకెళ్లారు. రాయలసీమ నీళ్లు, నిదులు తదితర అంశాలపై తులసిరెడ్డితో చర్చించారు. అలాగే రాయలసీమ సమగ్రాభివృద్ధిపై అనుసరించాల్సిన వ్యూహాలపై తులసిరెడ్డి సలహాలు, సూచనలు తీసుకున్నట్లు కుంచం ఈ సందర్భంగా వెల్లడించారు. కుంచం మాట్లాడుతూ రాయలసీమ భవిష్యత్ కోసం తాను రాజకీయ అనుభవజ్ఞులు, మేధావులు, సామాజిక విశ్లేషకులు, న్యాయకో విదులు, విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో తాను ఒక ప్రత్యేక అధ్యయనం చేస్తున్నానని, అందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు కుంచం వెల్లడించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్పార్టీ అంకితభావంతో కృషి చేస్తుందన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని కల్వకుర్తి-సీమలోని నంద్యాల మార్గంలో కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన తీగల వంతెన వద్ద చిన్నపాటి రిజర్వాయర్ చేపట్టాలని కోరుతూ రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల ఉద్యమానికి కాంగ్రెస్పార్టీ తరుపున మద్దతు ప్రకటించామన్నారు. అదే విధంగా తుంగభద్రకు ఎగువన కేంద్రం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలుపుదల చేసేందుకు కాంగ్రెస్పార్టీ పోరాడుతుందన్నారు. కేంద్రం తీసుకునే అసమర్థ నిర్ణయాలకు కాంగ్రెస్పార్టీ వ్యతిరేకమన్నారు. కుంచం వెంకటసుబ్బారెడ్డి కూడా రాయలసీమ సమస్యలను వివరించారని, అందుకు తమ వంతు సహాక సహకారాలు అందిస్తామని తులసిరెడ్డి పేర్కొన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ పనుల పూర్తికై సిపిఐ పోరుబాట

విశాలాంధ్ర - కమలాపురం : కడప జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులను సత్వరం పూర్తి చేయాలని దీనికోసం త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సిపిఐ కమలాపురం నియోజకవర్గ కార్యదర్శి పి చంద్రశేఖర్ అన్నారు.. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు సిపిఐ మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కమలాపురం నియోజకవర్గం కి ఆయు పట్టు అయిన గాలేరు నగరి ప్రధాన కాలువ పనులు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా పెండింగ్లో ఉన్నాయని అన్నారు. జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల కోసము ఉద్యమాలు చేపడుతున్నామని తెలిపారు. అంతకుముందే సిపిఐ మండల సమావేశంలో మండల కార్యదర్శిగా అల్లా వరప్రసాద్ ను మండల నూతన కార్యదర్శిగా సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ తెలిపారు మండల సహాయ కార్యదర్శిగా ప్రకాశం ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, సీపీఐ కమలాపురం మండల కార్యదర్శి వరప్రసాద్ ఏరియా కార్యవర్గ సభ్యులు ప్రకాశ్ అమ్ములు రఘు తదితరులు పాల్గొన్నారు.

చర్చికి మైకు సెట్ వితరణ

విశాలాంధ్ర-సిద్ధవటం: మండలంలోని చాముండేశ్వరి పేట గ్రామ సమీపంలో ఉన్న సెయింట్ ఆంథోనీ చర్చకు ఆదివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి రూ.25 వేలు విలువ గల మైకు సెట్టును చర్చి ఫాదర్ లారెన్స్, సిస్టర్ డెస్సికి మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. ఫాదర్ మాట్లాడుతూ చర్చికి మైక్ సెట్టు అడగగానే స్పందించి మైక్ సెట్టును అందించినందుకు ఫాదర్ లారెన్స్ ఏకుల రాజేశ్వరి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రైతు కన్వీనర్ రామచంద్రారెడ్డి, పాఠశాల కన్వీనర్ జగదీష్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగిపోగు పుల్లయ్య, వెంకటరామిరెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

బీరం మరో మారు ర్యాంకుల పరంపర

విశాలాంధ్ర - మైదుకూరు/చెన్నూరు : విడుదలైన జేఈఈ అడ్వాన్స్డు 2023 ఫలితాల్లో బీరం కళాశాల విద్యార్థి వి. ఓబుల్ రెడ్డి ఆలిండియా స్థాయిలో 47వ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించాడు. మరియు పరీక్ష రాసిన 12 మందిలో ఎనిమిది మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి దేశంలోని వివిధ ఐఐటి కళాశాలలో సీట్లు సాధించడం కళాశాలకు గర్వ కారణంఅని ఈ సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్పర్సన్ సరస్వతమ్మ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న ఎంసెట్, నిన్న నీట్ 2023, నేడు జేఈఈ అడ్వాన్స్లో మా విద్యార్థులు ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు.స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఇలా వరుస విజయాలు సాధించడం ఒక బీరంశ్రీధర్ రెడ్డి కళాశాలకే సాధ్యమని తెలియజేశారు. ర్యాంకు సాధించిన విద్యార్థులను అభినందించారు.జాతీయస్థాయిలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడానికి ఎంతో డబ్బులు వెచ్చించి అనుభ వజ్ఞులు, అంకితభావం కలిగిన అధ్యాపకులను నియమించామని,అందమైన ప్రకృతి అద్భుతమైన ఆలోచనల ఆకృతి, అని నమ్మి బీరం శ్రీధర్రెడ్డి కళాశాల భవనాన్ని నిర్మించి విద్యార్థులు చక్కటి ప్రశాంతకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం కల్పించి,పిల్లల భవిష్యత్తు కొరకు అహర్నిశలు కష్టపడే యాజమాన్యం మాది అని, విద్యార్థులు బంగారు భవిష్యత్తే తమ సంస్థ భవిష్యత్తు అని నమ్మి హై స్కూల్ స్థాయి నుండే ఒక నిర్దిష్ట ప్రణాళికతో జేఈఈ మెయిన్స్ , నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు చక్కటి ఫౌండేషన్ శిక్షణ ఇస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో, కళాశాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉంటారని వారు చెప్పారు.బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్సుడ్ లో ర్యాంకు సాధించడం అంటే చాలా కష్టతరమని అంతటి కష్టాన్ని చేదించి ర్యాంక్ సాధించిన ఘనత మా కళాశాలదే అని పేర్కొన్నారు. అలాగే జేఈఈ మెయిన్స్ , నీట్ వంటి కోర్సులలో శిక్షణ పొందేందుకు బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల ఒక వేదిక అని, ఈనెల 19వ తేదీ నుండి నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ఆర్డి కార్యాలయం ఎదుట ఏపీఎన్జీవోల ధర్నా

పై అధికారుల ఆదేశాలు లేకున్నా సాధారణ బదిలీలు వాయిదా

విశాలాంధ్ర-కడప : కడప (రీజినల్) ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట ఏ.పి.యన్.జివో నాయకులు ధర్నా చేశారు. రేపటి నుండి నాలుగు జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు జరగవలిసిన సాధారణ బదిలీలు 20వతేది నుండి 22వతేది వరకు పోస్టు ఫోన్ చేయడంపై ఏపియన్జివో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్ ఎన్జీవో నాయకులతో కలిసి ఆర్డీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుండి కౌన్సిలింగ్ ఉందన్నారు. మన కడప రీజియన్లో మాత్రంపై అధికారులు ఆదేశాలు లేకున్నా పోస్టుపోన్ చేయడం తీవ్రంగా ఖండిస్తూ నాలుగు జిల్లాల ఉద్యోగులు ఇబ్బంది పెట్టడం దారుణం అని, ఏదో జరుగుతుంది అనే అనుమానం ఉందన్నారు. ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య కార్యాలయంలో ఆర్డీ డాక్టర్ అనిల్ కుమార్ ఆఫీస్ లో లేకపోవడంతో డిప్యూటీ డైరెక్టర్ (డి.డి) భక్తవత్సలంతో మాట్లాడుతూ కొంతమందికి చెప్పడంతో పోస్ట్ ఫోన్ చేశామని అనడం చాలా దారుణం. ధర్నాలో పాల్గొన్న ఎన్జీవో నాయకులు మాకు న్యాయం కావాలని, పై అధికారులు చెప్పకుండా ఎందుకు పోస్ట్ ఫోన్ చేసారని, ఎలాంటి అవకతవకలు జరగకుండా కౌన్సిలింగ్ జరగాలని, కొంతమంది ఆర్డీని తప్పు దోవ పట్టిస్తున్నారు. ఈ విషయాలను మా యన్.జి.వో రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె వి. శివారెడ్డికి తెలియజేస్తామని ఈ విషయాలు ప్రభుత్వంతో మాట్లా డి న్యాయం చేయాలని కోరారు. ధర్నా జరుగుతున్నా ఆర్డి అనిల్ కుమార్ టౌన్లో ఉన్నా ధర్నా దగ్గరకి రాకపోవ డం మరింత బాధాకరం. ఈ పరిస్థితులు చూస్తుంటే బదిలీలల్లో చాలా డబ్బులు చేతులు మారుతున్నట్లు అనిపిస్తుందని ఆరోపించారు.

ఆర్డి డాక్టర్ అనిల్ కుమార్ వివరణ: ఈ విషయంపై చరవాని ద్వారా ఆర్డీ డాక్టర్ అనిల్ కుమార్ని వివరణ కోరగా కొంతమంది కోర్టుకేశారు. దానిపైన ఈ నెల 19 న హియరింగ్ ఉందన్నారు. దానికోసం మా పై అధికారులైన డైరెక్టర్ హెల్త్ డాక్టర్ రామిరెడ్డి ఆదేశాల మేరకు సాధారణ బదిలీల ప్రక్రియ ఈ నెల 20కి వాయిదా వేశామన్నారు. అన్ని జోన్లలో వాయిదా వేశారన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలపుల్లయ్య, రాజశేఖర్, జయలక్ష్మి, నరసింహ రెడ్డి, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలేశ్వర్ రెడ్డి, రాయచోటి అధ్యక్షులు యమ్.వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి డి. వెంకటేశ్వరరెడ్డి, ప్రొద్దుటూరు అధ్యక్షులు రఘురామారెడ్డి, కార్యదర్శి రామసుబ్బాయ్య, కమలాపురం అధ్యక్షులు, నాగలక్ష్మి రెడ్డి, రత్నం, రాజు, మహబాషా, పద్మనాభం, వెంగలరావు వంద మంది ఎన్జీవో నాయకులు ధర్నాలో పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్వి పిచ్చి ప్రేలాపనలు: వైసీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్వి పిచ్చి ప్రేలాపనలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. ఆదివారం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారాహి యాత్రలో పవన్ కళ్యాణ్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. ప్రశ్నించేందుకే పార్టీ పెట్టారని చెప్పుకున్న పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏమాత్రం ప్రశ్నించ కుండా మౌనంగా ఉన్నారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పేదలకు మంచి చేస్తుంటే పవన్ కళ్యాణ్ ఓర్వలేకపోతున్నారని, పెత్తందారు లకు మేలు జరగలేదని ఆవేశంతో ఊగిపోతున్నారన్నారు. ప్రజా కోర్టులు నిర్వహిస్తాం అని పవన్ కళ్యాణ్ మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రజాస్వా మ్యంపై ఆయనకు ఏమాత్రం గౌరవం లేదని, నక్సలైట్ల తరహాలో ప్రజా కోర్టులు నిర్వహిస్తామని చెప్పడం దారుణం అన్నారు. ప్రజల మద్దతు కూడగట్టి ఆయన అసెంబ్లీలో అడుగు పెడితే ఎవరికి ఎలాంటి అభ్యంతరం ఉండదన్నారు. కేవలం వైఎస్ఆర్సిపి ని విమర్శించడం ద్వారానే ఓట్లు పడతాయి అనుకుంటే ఆయన భ్రమే అన్నారు. టిడిపి హయాంలో ఎన్ని దోపిడీలు, దౌర్జన్యాలు ,దాడులు జరిగిన మౌనంగా ఉన్న పవన్ కళ్యాణ్ కు ఇప్పుడు మాట్లాడే అర్హత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎన్ పల్లి ఎంపీపీ రఘునాథ రెడ్డి, పాయసంపల్లి సర్పంచ్ చంద్ర శేఖర్, ప్రసాద్ రెడ్డి, ఊటుకూరు సర్పంచ్ వెంకట్రామి రెడ్డి, నాయకులు నిత్య పాల్గొన్నారు.

ఫిట్నెస్ లైఫ్ జిమ్ సెంటర్ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిట్నెస్ లైఫ్ జిమ్ సెంటర్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవా లని మేయర్ సురేష్ బాబు కోరారు. ఆదివారం పాత బస్టాండ్ సమీపంలోని బిగ్ సి సెల్ షాపు పైన ఏర్పాటుచేసిన సెంటర్ను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వయసుల వారు ఆరోగ్యంగా ఉండాలంటే ఫిజియోథెర పిస్టుల పర్యవేక్షణలో జిమ్ చేయడం మంచిదని తెలిపారు. కొత్త టెక్నాలజీతో సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. వైసీపీ నాయకులు అహమద్ బాషా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి వ్యాయామం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కోచ్ మస్తాన్ మాట్లాడుతూ వెయిట్ లాస్ కావాలంటే పద్ధతి ప్రకారం డాక్టర్ల పర్యవేక్షణలో తగ్గిస్తామని తెలిపారు. క్వాలిఫైడ్ కోర్సులను నియమించారని చెప్పారు. జిమ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక సమయం కేటాయించామని, నిపుణులైన ప్రత్యేక కోచ్ లు ఉన్నారని పేర్కొన్నారు. శరీరాకృతిని నిపుణులు పరీక్షించి సరిపడా వ్యాయామం చేయిస్తారని చెప్పారు. నగరంలో అనేక జిమ్ సెంటర్లో ఉన్న డాక్టర్ల పర్యవేక్షణలో కొనసాగేది ఫిట్నెస్ లైఫ్ జిమ్ సెంటర్ మాత్రమేనని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు శుభాన్ బాషా మాట్లాడుతూ డాక్టర్ ఇర్ఫాన్ ఎంతో మంది క్రీడాకారులకు ఉచితంగా ఫిజియోథెరపీ చికిత్స అందిం చడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్ ఖాన్, హేయ్ హబీబా విద్యా సంసల అదినేత లయన్ పఠాన్ అక్బర్ ఖాన్, నావిద్, జమీల్, ముస్తాక్, అఖిల్, పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

జనసేన జనబాట కార్యక్రమంలో పాల్గొన్న అతికారి దినేష్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండలంలో చేపట్టిన జనబాట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముఖరం చాంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్, ఎం.వి. రావు, పాల్గొన్నారు. 500 మంది జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలతో అంగరంగ వైభవంగా జరిగిన జనబాట కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన పార్టీ ద్వారా పవన్ కళ్యాణ్ చేస్తున్నటువంటి సేవలను వివరిస్తూ రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి అండగా ఉండాలని ప్రజలను కోరడం జరిగింది. అనంతరం ఒంటిమిట్ట హరిత ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో నాయకులు పాల్గొన్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు శ్రీరామదాస్ బాల యానాది, పెద్దకోట్ల శాంతి, ఇద్దరికీ 50 వేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ మలిశెట్టి వెంకటరమణ ఆర్థిక సహకారంతో చేనేత విభాగం కార్యదర్శి రాటాల రామయ్య ఆధ్వర్యంలో ఇద్దరు జనసేన క్రియశీలక కార్యకర్తలకు ఒక్కక్కరికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారికి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఒంటిమిట్ట మండలంలో చాలా అద్భుతంగా జనబాట కార్యక్రమం చేపట్టడం ఇదే విధముగా రాబోయే రోజుల్లో వారాహి యాత్ర కూడా రాయలసీమ వ్యాప్తంగా వస్తుందని ముఖ్యంగా మన కడప జిల్లాలో వారాహి యాత్ర విజయవంతం అవ్వడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కడప జిల్లాలోని నాయకులు జన సైనికులు ఏకతాటిపైకి వచ్చి ప్రతి కార్యక్రమాన్ని ప్రతి సమావేశాన్ని రాబోయే రోజుల్లో వారాహి యాత్రను కూడా విజయవంతం చేసుకుంటూ జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైసీపీ నాయకులకు ఒకటే చెప్పదలుచుకున్నాం మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ అంశంలో ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలు చేసే ప్రతి ఒక్కరికి హెచ్చరిస్తున్నాం. మేము కూడా కడప జిల్లా బిడ్డలమే అన్న విషయం గుర్తు పెట్టుకొని పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్, వీర మహిళ రెడ్డిరాణి, వెంకటయ్య, నాగరాజు, పోలిశెట్టి శ్రీనివాసులు, గుగ్గిళ్ళ నాగార్జున, ఓబులేసు, కొండలగారి రవి, వీరయ్య ఆచారి, శ్రీరామ శ్రీనివాసులు, ప్రశాంత్, హేమంత్, బాలు నాయక్, సుధీర్ నాయక్, నరసింహ, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



జిల్లా టాపర్‌గా పోరుమామిళ్ల కస్తూరిబా విద్యార్థిని

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : జిల్లాలోని కస్తూరిబా పాఠశాలలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులలో పోరుమామిళ్ల కస్తూరిబా పాఠశాలలో ఇంటర్ చదువుతున్న ఎంపీసీ గ్రూపు విభాగంలో జే.మణికుమారి అనే విద్యార్థిని జిల్లా టాపర్ గా నిలిచిందని ఎస్ ఓ నాగమల్లేశ్వరి తెలిపారు. ప్రభుత్వం అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అందించే ప్రోత్సాహక బహుమతి 50వేల రూపాయలు కూడా ఆమె సొంతం చేసుకుంది. ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా శనివారం కడపలో జిల్లా కలెక్టర్ విజయరామరాజు చేతుల మీదుగా 50వేల రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రము, మెడల్ అందుకున్నారు. విద్యార్థిని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సహకరించిన పాఠశాల సిబ్బందికి, విద్యార్థిని తల్లిదండ్రుల కు ఎస్ ఓ నాగమల్లేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు రవీంద్రనాథరెడ్డి, డీఈవో, ఏపీసి, ఆర్ఐఓ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి సెమిస్టర్ పరీక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో నేటి నుండి జులై 3వ తేదీ వరకు 4వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పరీక్ష నియంత్రిక అధికారి ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్‌లోని టౌన్ ప్లానింగ్,బిల్డింగ్ టెక్నాలజీస్, కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీస్ మేనేజ్మెంట్, గేమ్ డిజైన్ టెక్నాలజీస్, డిజిటల్ టెక్నిక్స్ ఫర్ డిజైన్ అండ్ ప్లానింగ్, ఇంటీరియర్ డిజైన్, కాలేజ్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ లోని పెయింటింగ్, ఫోటోగ్రఫీ, అప్లైడ్ ఆర్ట్, యానిమేషన్, స్కల్ప్చర్, ఆర్ట్ హిస్టరీ విభాగాలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యువకుడు మృతి

విశాలాంధ్ర- కమలాపురం : నగరంలోని బస్టాండ్ సమీపంలో నివాసముంటున్న షేక్ జహీర్ సాహెబ్(32) ఆదివారంమృతి చెందినట్లు స్థానిక ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. మృతుని తండ్రి షేక్ దస్తగిరి అనుమానిత వ్యక్తులపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శవ పరీక్ష నిమిత్తం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టర్ నివేదిక రావాలని తెలిపారు. మృతునికి ముగ్గురు సంతానం ఉన్నట్లు తెలిసింది.

ఆశ్రమవాసులకు అన్నదానం

విశాలాంధ్ర-లింగాల: లింగాల డీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమం, అలాగే ఇప్పట్ల సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్టు, అదే విధంగా పులివెందుల పట్టణంలోని వీరనారాయణస్వామి ఆశ్రమం నందు ఆశ్రమవాసులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ దూతస్వామి వారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సేవాళ్ సభ్యులుఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రామదూతస్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని సేవాదళ్ సభ్యులు కోరారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి: సీఐ

విశాలాంధ్ర- కడప: ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించు కోవాలని పులివెందుల సీఐ రాజు కోరారు. రాబో వు తొలి ఏకాదశి, బక్రీద్ పర్వదినాల ను పురస్కరిం చుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లోఆదివారం ఆయా మతాల మత పెద్దల తో ఆయన సమావేశమయ్యారు. ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఏకాదశి, బక్రీదు రెండు పండుగలు ఒకే రోజున వచ్చాయన్నారు. రెండు పండుగలను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించు కోవాలన్నదే పోలీసుల ధ్యేయమన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్ర మంలో ఎస్ఐ సత్యనారాయణ, హిందు, ముస్లింలు పాల్గొన్నారు.

ఎల్పిజి దహన వాటిక ఏర్పాటు

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్టణంలో పుట్టపర్తి తరహాలో ఎల్పిజి దహన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ డాక్టరు వరప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు దాసరి చంద్రమౌళి అన్నారు. సత్యసాయి జిల్లా ఉట్టపర్తి పర్యటనలో భాగంగా ఆయన అక్కడ అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన అమరధామ్ ఎల్ పిజి దహన వాటికను శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శవాలను ఏ విధంగా దహనం చేస్తారు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటారు అన్న విషయాలను తెలుసుకున్నామన్నారు పట్టణ ప్రజలకు అన్ని మతాల వారికి అనుసం ధానం గా ఉండేవిధంగా మంచి ప్రణాళికలతో ఏర్పాటు చేస్తున్నామని వారు వెల్లడించారు. భవిష్యత్తులో పులివెందుల లో కూడా మంచి వసలతో కూడిన ఎల్పిజి దహన వాటిక ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈద్గాను సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని సోములవారిపల్లెలో తన సొంత నిధులతో నిర్మించిన ఈద్గాను ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి సందర్శించారు. ముస్లింల బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థనలు చేసుకోవ డానికి వీలుగా అన్ని వసతలు కల్పించుటకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ఈద్గా ముస్లింలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. ముస్లిం సోదరులకు ఏ సమస్య వచ్చిన తాను ముందుంటానని పేర్కొన్నారు. ఈద్గాను అన్ని విధాల అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో 23వ వార్డు కౌన్సిలర్ ఇడ్ల ఇబ్రహీం ఖలీల్, ఇంచార్జ్ దాదాపీర్, హిదాయత్, షేక్ నూరి పాల్గొన్నారు.

కోదండ రాముని భక్తులకు తప్పని బాధలు

మూసివేసిన భక్తుల వసతి సముదాయం ప్రారంభం ఎప్పుడు?- భక్తుల బాధలు టీటీడీకి పట్టదా..

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్రుల ఆరాధ్య దైవం అయిన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం రెండవ అయోధ్యగా ప్రసిద్ధిగాంచింది ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకునేందుకు ఆంధ్ర, తెలంగాణ, రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా ప్రతిరోజు వేలాది మంది భక్తులు (తిరుమలకు వెళ్లే వారితో సహా) దర్శనార్థం వస్తూ ఉంటారు. ఇంతటి ప్రాచీనం కలిగిన రామాలయానికి భక్తులు విడిది చేసేందుకు రాత్రిపూట సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల టీటీడీ అధికారులు మూసేసిన వసతి సముదాయం ఇప్పట్లో ప్రారంభానికి నోచుకోదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. రామాలయానికి వచ్చే భక్తుల బాధలు టీటీడీ అధికారులకు పట్టవా అంటూ గగ్గోలు పెడుతున్నారు. వివరాల్లోకి వెళితే భక్తుల సౌకర్యం దృష్టిలో ఉంచుకొని ఐదు సంవత్సరాల క్రితం కళ్యాణ వేదిక వద్ద 5.50 కోట్ల రూపాయలు వెచ్చించి భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిధులతో వసతి గృహం నిర్మించారు అందులో కోటి రూపాయలు పైగా వేచించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నూతనంగా కళ్యాణం చేసుకునే వారికి వీలుగా కళ్యాణ వేదిక డైనింగ్ హాల్‌తో పాటు ఏసీ గదులు, ఎల్ఈడీ స్క్రీన్ల టీవీ, ప్రత్యేక బెడ్లు, హీట్ వాటర్ సౌకర్యం ఏర్పాటు చేశారు. టీటీడీ అధికారులు వాటి నిర్వహణ భారంగా భావించి ఏపీ టూరిజం శాఖకు సంవత్సరానికి రూ.10 రూపాయల అద్దె ఇచ్చేలా ఆంక్షలు విధించి ఏపీ టూరిజనికి అందజేశారు. ఏపీ టూరిజం ఆధీనంలోకి వెళ్ళిన టీటీడీ వసతి గృహం భక్తులకు ఆన్లైన్లో గదులను అందిస్తూ భక్తుల సౌకర్యానికి ఎంతగానో సహకరించేవారు ఏమి జరిగిందో ఏమో కానీ 2023 ఏప్రిల్ ఆరవ తేదీన సీతారాముల కళ్యాణం జరుగుతున్న నేపథ్యంలో టీటీడీ అధికారులు ఏపీ టూరిజం ఆధీనంలో ఉన్న టీటీడీ భక్తుల వసతి సముదాయాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై వచ్చిన కొన్ని ఆరోపణల నేపథ్యంలో టీటీడీ అధికారులు స్వయంగా నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని నిశ్చయించుకుని టీటీడీ వసతి సముదాయాన్ని మూసి వేయడం జరిగింది. మూడు నెలలు పూర్తవుతున్న టీటీడీ భక్తుల వసతి సముదాయం తెరవకపోవడంతో యాత్రికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ప్రతి శనివారం స్వామివారి అభిషేకం, ప్రతి పౌర్ణమి నాడు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అలాగే నూతనంగా కళ్యాణం చేసుకునే నవ వధూవరులు, ఈ ఉత్సవాలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు శ్రీరామచంద్రమూర్తి దర్శన భాగ్యం కలుగుతుందని వస్తారు. ఇటీవల తలనీలాలు తీసుకునేందుకు వచ్చే భక్తుల తాకిడి అధికంగా పెరిగింది. వచ్చినవారు రాత్రి వేళలో వసతి గృహాలు లేక బస చేసేందుకు సరైన గదులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు భక్తుల సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకొని మూసివేసిన టీటీడీ వసతి సముదాయాన్ని భక్తులకు అందుబాటులో తేవాలని శ్రీరామ భక్తులు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

తాగునీరు అందక ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగర ప్రజలు గత నాలుగు రోజులుగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారని ప్రజ లు తిరగబడి ఆందోళన చేయక ముందే యుద్ధ ప్రాతిపదికన తక్షణం నీటి ఎద్దడి తీర్చేందుకు నగరపాలక సంస్థ అధికారులు పాలకమండలి, చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సహాయ కార్య దర్శి కే సి బాదుల్లా విజ్ఞప్తి చేశారు. రవీంద్ర నగర్, అగాడి శంకరాపురం, చిన్న చౌకు తదితర ప్రాంతాల్లో రోజు మార్చి రోజు నీరు వచ్చే పరిస్థితి లేదని ఇప్పటికీ ఆర్కే నగర్, ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్, ఊటూకూరు, భగత్ సింగ్ నగర్ నగర శివార ప్రాంతాలు మోటార్ల ద్వారానే నీటి సరఫరా చేస్తున్నారని గుర్తు చేశారు. నీటి ఎద్దడి ప్రాంతాలకు మొక్కలకు, చెట్లకు నీళ్లు తోలే ట్రాక్టర్ల ఉపయోగించి కొంతమేర నీరు తోలుచున్నారన్నారు. నగరానికి పక్కనే పెన్నానది జీవనదిగా నీరుపారుచున్న కోట్ల రూపాయలు ఇంటింటికి తాగునీరు అందించే అమృత్ స్కీం ఉన్నప్పటికీ తాగునీటికి ఎందుకు కటకటలాడుతున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్లు రిపేరు, కరెంటు సరఫరాలో అంతరాయం, పైపులైన్ పగిలిపోయినాయి రిపేర్ అంటూ కుంటి సాకులతో కాలం గడుపుతున్నారు తప్ప శాశ్వత పనులపైన దృష్టి సారించడం లేదన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే ,నగర మేయర్ నగరపాలక సంస్థ కమిషనర్, పాలకమండలి సమీక్ష జరిపించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కే. మునయ్య, జి.వలరాజు పాల్గొన్నారు.

డీజిల్ ట్యాంకర్ అదుపుతప్పి డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - వల్లూరు : కడప తాడిపత్రి జాతీయ రహదారి తప్పెట్ల ఓవర్ బ్రిడ్జిపై డీజిల్ ట్యాంకర్ అదుపుతప్పి డ్రైవర్ బాబా ఫక్రుద్దీన్ 40 అక్కడికక్కడే మృతి చెందాడు. క్లీనర్ సయ్యద్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న అందించిన వివరాల మేరకు కడప నుంచి ఎర్రగుంట్లకు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ టైరు పంచరై అదుపుతప్పి కింద పడిందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించా మన్నారు. వివరాలు నమోదు చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

ఘనంగా శంకరన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప: వైసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివశంకర్‌రెడ్డి అలియాస్ దొండ్ల వాగు శంకరన్న జన్మదిన వేడుకలను వైసీపీ విద్యార్థి విభాగపు అధ్యక్షుడు పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి అలియా స్ నాని ఆధ్వర్యంలో ఆదివా రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పులివెందులలోని నిరాశ్రయుల వసతి గృహంలో నిరాశ్రయులకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాల శాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకు మునుపు ఇస్లామిక్ పద్ధతి ప్రకారం ముస్లిం పెద్దల సమక్షంలో శంకరన్న పేరిట ప్రార్థనలు చేయించారు. అలాగే దేవాలయాలు, ప్రార్థనా మంది రాలల్లో కూడా పూజలు, ప్రార్థనలు నిర్వహిం చారు. అనంతరం జశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు కాలంలో శంకరన్న మనమధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటారన్నారు. అలాగే మున్ముందు ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు పాల్గొనే అభివృద్ధి కార్యక్రమాలల్లో శంకరన్న కూడా పాల్గొంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో శ్రీరంగనాథస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, నూర్‌బాషాసంఘం అధ్యక్షుడు రసూల్, కో ఆప్షన్ మెంబరు సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-కడప: పులివెందుల స్థానిక వికలాంగుల కార్యాలయంలో ఆదివారం సుమారు 30 మంది వికలాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని కౌన్సిలర్ అర్కటవేముల సుజాత ఆమె భర్త డేనియల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ పులివెందుల ప్రాంత వైసీపీ కార్యకర్తలకు శంకర్‌రెడ్డి పెద్దదిక్కుగా ఉన్నారన్నారు. కానీ ఎవరికీ ఆయన హాని తలపెట్టే వ్యక్తికాదన్నారు. ఆయనపై మోపబడిన ఆభియోగాలు పటాపంచలై కడిగిన ముత్యంలా పునీతుడుగా జనజీవన స్రవంతిలోకి పునరాగమనం రోజు మరెంతో దూరంలో లేదని తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కౌన్సిలర్లు షాహిదాబేగం, రాజేశ్వరి, డివైఎస్ఆర్ యువసేన కార్యవర్గ సభ్యులు, దివ్యాంగుల పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడికే పంపించండి: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మునిసిపల్ కార్పొరేషన్, వక్కలపేట ఉర్దూ పాఠ శాల నందు కడప నగర శాఖ అధ్యక్షులు ఆధ్వ ర్యంలో బడి బాట నిర్వ హిం చారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ పైసా ఖర్చు లేకుండా పిల్లలకు నాణ్యమైన విద్య, మంచి విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఎక్కువ ఎక్స్‌పీరియ న్స్ కలిగిన ఉపాధ్యాయులు, నాడు నేడుతో అన్ని మౌలిక వసతులు కలిగి ఉన్నాయ న్నారు. అలాగే రోజు పిల్లలకు రుచికరమైన జగనన్న గోరుముద్ద, వారంలో మూడు సార్లు రాగి జావా మాల్ట్ ఇస్తున్నారని చెప్పారు. ఎస్టియు జిల్లా మైనారిటీ కన్వీనర్ వక్కలపేట ఉర్దూ స్కూల్ హెడ్ టీచర్ ఎస్. నజీబుల్లా మాట్లాడుతు ఇప్పుడు ప్రభుత్వ బడిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా, పోటి పడే విధంగా ఉన్నాయిన్నారు. తమ పిల్లలును ప్రభుత్వ పాఠశాలలోను చేర్పించాలని తల్లి తండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం నూతన నగర కమిటీ నియామకం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం కడప నగర కమిటీని జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్ర ఇంచార్జ్ మమత మాధవ్ ఆదేశాల మేరకు నూతన కమిటీని నియమించడం జరిగిందన్నారు. నగర అధ్యక్షుడుగా ఉదయ్ కేశవ కుమార్, ఉపాధ్యక్షుడిగా జ్ఞానగారి వెంకట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దాసరి జోసెఫ్, నగర టాక్సీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా షేక్ హబీబుల్ల, ఉపాధ్యక్షుడిగా ఆదిషెట్టి మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా నామా సుబ్బరాయుడు లు నియామక పత్రాలు అందుకున్నారు. అలాగే కార్మిక విభాగం నగర అధ్యక్షునిగా పనిచేస్తున్న వెంకన్న, ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు చంద్రలను జిల్లా ప్రధాన కార్యదర్శులుగా నియమించడం జరిగిందన్నా రు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కార్మిక సంక్షేమమ్ కోసం నిరంతరం కృషి చేయాలని వారికి సూచించారు. అలాగే కార్మికుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక విభాగం నగర అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి, రాష్ట్ర ఇంచార్జ్ మమతకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిరంతరం కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కమలాపురం అధ్యక్షుడు అశోక్, యన్యస్యూఐ జిల్లా అధ్యక్షుడు బాబు, టాక్సీ డ్రైవర్ జిల్లా అధ్యక్షుడు విక్కీ ప్రొద్దుటూరు అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఖాలందర్ పాల్గొన్నారు.

గడపగడపకు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ శాసనసభ్యులు డా.సుధ సోమవారం ఉదయం మండలంలోని కొండూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని మండల వైసీపీ నాయకుడు, కువైట్ ఎన్ఆర్ఐ దున్నూతల రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డా.సుధతో పాటు మండల అధికారులు హాజరవుతారన్నారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందుతున్న లబ్దిని సంక్షేమ పథకాలు కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందిస్తూ ప్రజలకు వివరించనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైసీపీనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనంతో పాటు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేశామన్నారు.

ఘనంగా అంకాలమ్మకు పూజలు

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ జవ కులపల్లి గ్రామ సమీపం లో వెలసిన అంకాలమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించారు. భాకరాపేట, శివునిపల్లి, మిట్టపల్లి, పెద్దపల్లి, పేరయ్యగారిపల్లి, బొగ్గిడివారిపల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులు అమ్మవారికి కాయ, కర్పూరాలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, కాడే శ్రీనివాసులనాయుడు, కడితం రామ్మూర్తి, టక్కోలి సుబ్బారెడ్డి, పాలకొండయ్య, పుల్లయ్య, మోటికట్ల సుబ్బారెడ్డి, ఓబులేసు, పాల్గొన్నారు.

ఎన్.ఈశ్వర్ రెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర- కడప రూరల్ : భూమికోసం భుక్తి కోసం అనేక భూ పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు భూ పంపిణీ చేసిన ఎన్.ఈశ్వర్ రెడ్డి ఘనమైన నివాళి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హెూచిమిన్ భవన్ నందు ఎన్.ఈశ్వర్ రెడ్డి 13వ వర్ధంతి సంఘం జిల్లా అధ్యక్షులు పగడపూల మల్లికార్జున అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎన్.ఈశ్వర్ రెడ్డి చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో నేటికీ 70 కోట్ల మంది పేదలు తిండి లేక పస్తులతో జీవిస్తున్నారు. ప్రభుత్వాలు భూ పంపిణీ చేస్తున్నప్పటికీ 60 శాతం మందికి సెంటు భూమిలేదని 35 శాతం మందికి సొంత ఇల్లు లేదని ఆయన తెలిపారు. సురక్షితమైన మంచినీరు అందక రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు 80 శాతం మందికి నాణ్యమైన విద్య , వైద్యం అందక అతివృష్టి అనావృష్టి వల్ల ఏటా లక్షలాదిమంది ఆకలితో చనిపోతున్నారని తెలిపారు పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆహార భద్రత చట్టాన్ని ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ విద్య వైద్య రంగాలను ప్రైవేటీకరణ చేస్తూ పేదలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమం లో ఏఐటిసి నాయకులు కేసి బాదుల్లా, ఉద్దే మదిలేటి, నాగిరెడ్డి, సంఘం నాయకులు ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ షావలి, శ్రీనివాసులు, వేములభాష, మహిళా సమాఖ్య నాయకురాలు భాగ్యలక్ష్మి ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉలరాజు పాల్గొన్నారు.

ఎంఈవో-1లను యథాస్థానంలో కొనసాగించాలి

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : ప్రస్తుతం ఎంఈఓ2- కు జరుగు తున్న ప్రమోషన్లలో ఎంఈఓ-1లను యథాస్థానంలో కొనసాగిం చాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పి.రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం ఉదయం కడప జిల్లా డీఈఓ రాఘవరెడ్డి డిఈఓ ఛాంబర్ లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998 నుండి ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్ వుండాలని సంఘాలు నిశిత అభిప్రాయంతో వున్నాయని ఈ ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ని సాధించడానికి కోర్టు పరిధిలోకి వెళ్ళిన సందర్భంగా కూడా ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధన కోసం వివిధ ఉపాధ్యాయ సంఘాలు కూడా కోర్టులో కేసులు వేశాయని తెలిపారు. 2023 మే 5న ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ అధికారులతో జరిగిన సమావేశంలో ఎంఇఓ -2 పోస్టులు అన్నీ జిల్లా పరిషత్ వారికి, ప్రస్తుతం ఖాళీగా వున్న ఎంఇఓ-1 పోస్టులలో మాత్రమే గవర్నమెంట్ వారికి ఇస్తామని చెప్పారని ఆ నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఎంఇఓలందరూ యదాతథ పరిస్థితులోనే కొనసాగించాలని ఫ్యాప్టో పక్షాన కోరుతున్నట్లు తెలిపారు.ఇదే విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా డిఇఓను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి. వెంకట సుబ్బారెడ్డి, బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి కొండయ్య, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు కె.సురేష్ బాబు ఫ్యాప్టో నాయకులు సుబ్బారెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మటన్ దుకాణాల పరిశీలన

విశాలాంధ్ర- కడప: పులివెందుల పట్టణంలోని మటన్‌దుకాణాలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డిలు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఇందిరమ్మ రాణితోపు వద్ద ఫిష్ ఆంధ్రా వద్ద ప్రారంభించిన మటన్ దుకాణాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం లో వైద్యుల ఆధ్వర్యంలో పరీక్షించిన తర్వాత ఆరోగ్యకరమైన పొట్టేళ్లు, మేకపోతుల మాంసాన్ని కిలో రూ.699లకే ప్రజలకు అందిస్తున్నా మన్నారు. తుకాలు కూడా కరెక్టుగా ఉండటంతో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. అలాగే గత 30ఏళ్ల నుంచి ఇలాంటి పరిస్థితిలేదని, ఇప్పుడే నాణ్యమైన సైంటిపిక్ పద్ధతి మొదలైందన్నారు. రాబోవు కాలంలో అందరూ మాంసం వ్యాపారులకు ఇదే పద్ధతిని అనుసరించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైస్‌చైర్మన్ పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రజాసారధి, ప్రజా నాయకుడు పెద్దాయన ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మూడు తరాల ప్రజాసారధి పుస్తకం ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తనయుడు ఆశోక్‌కుమార్ రెడ్డి, (బాబ్జి)తో కలిసి బి.మఠం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా జడ్పీటీసీ సభ్యులు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ మైదుకూరు నియోజిక వర్గంలోని ప్రజా నాయకునిగా ప్రజల పక్షాన ప్రజాసారధి నిలిచిన మన పెద్దాయన శెట్టిపల్లె రఘురామిరెడ్డి రాజకీయ ప్రస్థాణంలో అలుపెరగని ప్రజా నాయకుడు అన్నారు. ప్రజా సారధి పుస్తకాన్ని ఆవిష్కరణ సభను ప్రతి కార్యకర్త, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వేదిక కెసిఆర్ కళ్యాణమండపంలో మైదుకూరులో జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరౌతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా సర్పంచులు, ఎంపీటీసీలు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం"

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 19న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఏ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు డిమాండ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో ట్రూ అప్, కస్టమర్, సర్ ఛార్జీల పేరుతో ఇష్టాను రీతిగా విద్యుత్ ఛార్జీలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు షాక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమం తరహాలో ప్రజల తిరుగుబాటును ఎదుర్కోవాల్సి వస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు అన్నారు. ఆదివారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో రాయచోటి తహశీల్దార్ కార్యాలయం వద్ద పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు అనంతరం విద్యుత్ బిల్లులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పిఎల్ నరసింహులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చారని అందులో 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాను, విద్యుత్ చార్జీలను పెంచును అనే ప్రధానమైన హామీని రాష్ట్ర ప్రజలందరూ స్వాగతించి నమ్మి ఓట్లేసి గెలిపిస్తే, నేడు అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఆదాయమే లక్ష్యంగా ప్రతి యునిట్ పైన 45 పైసల నుండి 90 పైసలు వరకు అనేక రకాల ట్రూ అప్, కస్టమర్, సర్ చార్జీలు, సర్దుబాటు చార్జీల పేరుతో సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారాలు వేసి నడ్డి విరుస్తున్నాడని. విమర్శించారు. అలాగే పక్క రాష్ట్రాలలో తక్కువకు లభించే స్మార్ట్ మీటర్ల నుండి ట్రాన్స్ ఫార్మర్ వరకు మూడు రెట్లు అధిక ధరలకు పంపిణీ చేస్తూ దోపిడీకి తెరలేపారని, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్ర ప్రదేశ్ ను నిలిపిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందని ఘాటుగా విమర్శించారు. ఈ విధానాలు ఇలాగే కొనసాగిస్తే రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీకి షాక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని లేని పక్షంలో మరో బషీర్ బాగ్ పోరాటాన్ని చూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, విశ్వనాథ్ నాయక్, సుమిత్రమ్మ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, వెంకటేష్, గిరిజన సంఘం నాయకులు శంకర నాయక్ పాల్గొన్నారు

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-గాలివీడు: క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గాలివీడు వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదు భూషన్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద గల మైదానంలో గత నెల రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమేంట్ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.విజేతలుగా నిలిచిన వెలిగల్లు ఎంవిఆర్ జట్టుకు రూ.36000, రన్నర్స్‌గా నిలిచిన నులివీడు హర్ష జట్టుకు రూ.30000 నగదు బహుమతులతో పాటు మెమొంటోను అందజేశారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు తంగాల వేణుగోపాల్, యువజన నాయకులు రమణారెడ్డి,మైనార్టీ యువ నాయకులు నిజాముద్దీన్,సుధాకర్ రెడ్డి,నాగిరెడ్డి, రామంజులు రెడ్డి,గంగాధర్,శివారెడ్డి, మోహన, విష్ణు, నాయుడు,లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు లైన్స్ క్లబ్ అధ్యక్షులు కవ్వం సదాశివారెడ్డి, సెక్రటరీ పామిడి మహేష్ గుప్తా, ట్రెజరర్ ఈశ్వర్ రెడ్డి లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ ఆదివారం లైన్స్ క్లబ్ ద్వారా కంటి వైద్య పరీక్షలు ఎస్ వి అరవింద్ వైద్య బృందం ప్రసాద్ ఆసుపత్రి వద్ద ఈ శిబిరాన్ని నిర్వహించి అందులో భాగంగా ఆదివారం నిర్వహించిన ఈ శిబిరంలో 150 మందికి స్క్రీనింగ్ టెస్ట్ చికిత్సలు చేశామని అన్నారు. అందులో 35 మందికి ఆపరేషన్ కు ఎంపిక అయ్యారని వారు తెలిపారు. ఇతరులకుకంటి సమస్యలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆపరేషన్ కొరకు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్ తో పాటు తమ సొంత ఖర్చులతో భోజన వసతితో లైన్స్ క్లబ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, సత్యం రెడ్డి,మహేష్,సురేంద్ర,నాగారెడ్డి, సురేందర్ రెడ్డి,సుధీర్,వెంకటేష్,జంగయ్య,ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన నల్లగంగమ్మ తల్లి ఆలయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన సంబేపల్లె మండలంలో వెలసిన శ్రీదేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులుతో కిటకిటలాడింది.వేకువ జామునే పూజలు ప్రారంభమయ్యాయి. దేవరరాయిని భక్తితో భక్తులు పూజించి చిన్న పిల్లలు నుంచి పండు ముసలి వాళ్ళ వరకు పొర్లారు. పెద్దయెత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.

సహనానికి నిదర్శనం నాన్న...

విశాలాంధ్ర రాయచోటి : ఓర్పుకు, సహనానికి నిదర్శనం నాన్న అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నాన్నే నాకు గురువు, స్ఫూర్తి అని అన్నారు. ధైర్యం, బాధ్యత, భద్రత, త్యాగాలకు మారుపేరుగా, జీవితానికి మార్గదర్శకులుగా, పిల్లల ప్రగతికి సోపానంగా నాన్న నిలుస్తారన్నారు. ప్రతి తండ్రీ పిల్లల గెలుపు కోసం కృషి చేస్తాడని, ప్రేమను పంచి, కష్టకాలంలో అండగా ఉంటారన్నారు. రామాయణంలో పితృవాక్య పరిపాలకుడైన రాముడు తండ్రి మాట నిలబెట్టడం కోసం అరణ్యాలు వెళ్లి మనకు ఆదర్శమూర్తిగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి పితృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

వసంత రెడ్డి కుమారికి సుగవాసి నివాళులు

విశాలాంధ్ర - రాయచోటి : రాయచోటి పట్టణం గాంధీ బజార్‌లో రాయచోటి లయన్స్ క్లబ్ మరియు కంటి ఆసుపత్రి ఛైర్మెన్ స్వరూప్ గుప్తా సోదరి, సంగీత, స్వాతి, గీత, సిల్క్ షోరూమ్స్ బాలాజీ విస్సి, జోషి గార్ల తల్లి వసంత రెడ్డి కుమారి అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి ఆదివారం మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుగవాసి శ్రీనివాసులు, యడం ప్రకాష్, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, వాకా వాసు, బండకింద మనోహర్ పరామర్శించారు.

ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గాలివీడు: స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గాలివీడు గ్రామపంచాయతీ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఆదివారం శ్రీ వెంకటేశ్వర అరవింద ఆసుపత్రి తిరుపతి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 260 మంది పాల్గొని కళ్ళకు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారని వారు తెలిపారు.అనంతరం వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి క్యాంపును సందర్శించి వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉచిత కంటి ఆపరేషన్ కొరకు సుమారు 50 మంది తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద ఆసుపత్రికి బయలుదేరిన వారితో మాట్లాడుతూ మీకు అన్ని సౌకర్యాలు ఉచితంగా ఆసుపత్రి వారు కల్పించి,రేపు ఉదయం ఆపరేషన్ చేసిన తర్వాత మరుసటి రోజు గాలివీడుకి క్షేమంగా అదే బస్సులో చేరుస్తారాని తెలిపారు.క్యాంపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి,చిన్నారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, తంగాల వేణుగోపాల్, కంటి వైద్యులు,నర్సులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు



విశాలాంధ్ర-పీలేరు: గ్రామీణ ప్రాంతాలలో టెన్త్, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసుకొని 18 సంవత్సరా లు పూర్తి చేసుకొన్న నిరు ద్యోగ యువతీ యువకుల కు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ల లో ఉద్యోగ అవకాశాలు కలిపిస్తున్నట్లు ఫైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్ జాన్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ చిరంజీవి తెలిపారు. వారు మాట్లాడుతూ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ట్రైనింగ్ సమయం లో 13000/ రూపాయలు, ట్రైనింగ్ పూర్తి అయిన తరువాత 15000/ రూపాయలు జీతం తో కూడిన ఉద్యోగాలతో పాటు హోటల్ మేనేజ్మెంట్ తీసుకొనేవారికి హైదరాబాద్ లో ఉచిత భోజన వసతి,హాస్టల్ వసతి కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా చెన్నై లో బీపీవోలు గా, బెంగళూరు లో ఎలక్ట్రానిక్స్ కంపెనీ లో టీం లీడర్లు గా సూపర్ వైజర్లు గా కలవని, సరైన విద్య లేని వారికి బెంగళూరు లోని గార్మెంట్స్ కంపెనీ లలో 13000/ రూపాయలు జీతం తో పాటు ఉచిత భోజన వసతి, హాస్టల్ వసతి తో కూడిన అవకాశాలు కల్పిస్తునట్లు తెలిపా రు. ఈ అవకాశాలను గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు సద్విని యోగ పరచుకోవాలని తెలిపారు. వివరాలు కొరకు 8142040756, 9985024455 లకు లేదా పీలేరు కడప రోడ్డు లోని ఫైన్ సొసైటీ కార్యాలయ%శీ% నందు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోటో విద్యార్హత సర్టిఫికెట్స్ తో సంప్రదించవలెనని తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థుల, గురువుల సమ్మేళనం పూర్వ విద్యార్థులైన అల్లం అశోక్ కుమార్, బద్వేల్ మస్తాన్ భాషా, పల్లె మాధవిల ఆధ్వర్యాన ఆదివారం ఉదయం స్థానిక నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పూర్వ గురువులైన కుళాయి రెడ్డి, కృష్ణయ్య, పుల్లారెడ్డి, ఆకుల వెంకట సుబ్బయ్య, జయరామరాజు, సాంబయ్య, రామసుబ్బన్నలకు పాదపూజ చేసి, పట్టు శాలు వా, పూలమాలతో ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహూకరించారు. పూర్వ విద్యార్థుల సౌజన్యంతో రెండు లక్షల ఇరవై వేల రూపాయల విలువ గల 73 డెస్కులను నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వితరణగా అందజేశారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పూర్వ ప్రధానోపాధ్యాయులైన శంకర్ రెడ్డిలను కూడా సత్కరించారు. పూర్వ విద్యార్థులు అరిగె హరిబాబు, భీమా శ్రీధర్, బోనాసి నరసింహులు, కత్తి చలపతి రావు, పీఎల్ నారాయణ, మహమూద్, రఘు ప్రసాద్, గంటా అరుణ, కోట విజయ లక్ష్మి, మాలతి, శైలజ, వరలక్ష్మి తదితర పూర్వ విద్యార్థులందరూ భారీగా హాజరై గడచిన సంగతులన్నింటినీ గుర్తుచేసుకొన్నారు.

మైనర్ బాలుడిని హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలి

విశాలాంధ్ర-రాజంపేట : రాజోలులో మైనర్ బాలుడిని పెట్రోల్ పోసి దారుణంగా హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాల ని, రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహి అని రాజంపేట టిడిపి నాయకులు పేర్కొన్నారు. రాజోలులో మైనర్ బాలుడు అమర్ నాథ్ హత్య కు నిరసనగా ఆదివారం టిడిపి నాయకులు గాంధీ మహాత్ముడి విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరిని వేధిస్తుంటే అండగా నిలబడిన అమర్నాథ్ ను రవీంద్రా రెడ్డి అనే వైసీపీ గూండా అత్యంత కిరాతకంగా అమర్నాథ్ పై పెట్రోల్ పోసి కిరాతకంగా చంపడం అత్యంత హేయమైన, క్రూరమైన చర్య అని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు రక్షణ కరువైందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు బీసీలకు అండగా ఉంటున్నారని, వైసిపి అధికారంలోకి వచ్చాక బీసీలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. అమర్నాథ్ హత్య రాజకీయ కోణంతో కాకుండా మానవతా దృక్పథంతో పరిశీలించి మైనర్ బాలుడిని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, మహిళా నాయకురాలు అనసూయమ్మ, మిరియాల జ్యోతి, జడ శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బాబుసుజన్‌రెడ్డికి ఈ ఏపీ సెట్‌లో నాలుగవ ర్యాంకు

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు పట్టణంలోని సదుం రోడ్డులో గల పీపాల్ ట్రీ స్కూల్ సమీపాన ఉన్న విశ్రాంత ఉపాధ్యాయుడు నరసింహా రెడ్డి మనువడు మరి యు సి.యుగంధర్ రెడ్డి,సి, కవిత రెడ్డి దంపతులకు చెందిన బాబు సుజన్ రెడ్డి ఈ ఏపీ సెట్ లో రాష్ట్రంలోనే 4 ర్యాంకును సాధించారు. అలాగే ఆలిండియా ఐఐటీలో 34 ర్యాంకు సాధించారు.స్వయానా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బాబు సుజనా రెడ్డికి రాష్ట్ర స్థాయిలో 4 వ ర్యాంకును ప్రకటిస్తు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తిరుపతిలోని నారాయణ లో కోచింగ్ తీసుకుంటు జెఈఈ అడ్వాన్సడ్ -2023 ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 34వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థి బాబు సుజన్ రెడ్డి మాట్లాడుతూ ముంబైలో ఆల్ ఇండియా కంప్యూటర్ సైన్స్ విభాగంలో చేరి తన ప్రతిభను చాటి రాష్ట్రాన్ని,భారత దేశాన్ని తన కన్నా తల్లిదండ్రులను, వారితాత నరసింహరెడ్డి లకు గొప్ప ఖ్యాతిగా నిలబెట్టాలనదే తన అభిమతం అని పేర్కొన్నారు. ఇతని తండ్రి తిరుపతిలోని సిఆర్ సిలో ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఈఏపీసెట్ లో రాష్ట్రస్థాయిలోనే నాలుగో ర్యాంక్ సాధించిన బాబు సుజనా రెడ్డికి పీలేరు లోని పలు విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలియజేశారు.

జెఈఈ అడ్వాన్స్‌లో మెరిసిన గాలివీడు విద్యార్థి

విశాలాంధ్ర-గాలివీడు: జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో గాలివీడు విద్యార్థి వెలిగింటి అజయ్ కుమార్ రెడ్డి అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. స్థానిక అరవీటి వాండ్లపల్లి కి చెందిన క్రిష్ణ కిషోర్ రెడ్డి,కామాక్షి దంపతులు కుమారుడైన అజయ్ కుమార్ రెడ్డి ఆదివారం విడుదలైన జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో 297 ర్యాంక్ సాధించాడు.360 మార్కులు కు గాను 257 మార్కులు సాధించి సత్తా చాటారు. మంచి ర్యాంక్ సాధించిన అజయ్ కుమార్ రెడ్డి ని బంధు మిత్రులు, గ్రామస్తులు పలువురు ప్రశంసించారు.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు.. పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్ లో ఆర్.ఎస్.రోడ్డులో ఎఎస్ఆర్ సినిమా థియేటర్ సమీపంలో, చిట్వేల్ రోడ్డులోని గర్ల్స్ హైస్కూల్ ఎదురుగా పరిసర ప్రాంతాలలో ,హైలెవల్ బ్రిడ్జి వద్ద,ఓంటెల సిద్దయ్య కాంప్లెక్స్ సమీపంలో, మామిడి కాయల యార్డు సమీపంలో తదితర ప్రాంతాలలో ఉదయం 5 గంటలకే మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. తెల్లారిందా లేదా అనేది సమస్య కాదు మందేశామా లేదా అన్నదే ముఖ్యం అని రైల్వేకోడూరు మందుబాబులు చిందులేస్తున్నారు. రోజంతా పనిచేసుకొని సాయంత్రానికి వచ్చే డబ్బుతో ఇంటికి వెళ్ళకుండా మద్యానికి తగలేసే బడుగు జీవులను మనం నిత్యం చూస్తూనే ఉన్నాం, ఇటువంటి వారితో వారి కుటుంబాలు పడుతున్న అవస్థలను మనం గమనిస్తూనే ఉన్నాం, అటువంటి వారు ఉదయాన్నే నిద్రలేని పని వెతుకుకొని మళ్ళీ రోజూ సంపాదనలో పడిపోయి ఎలాగోలా మళ్ళీ ఇండ్లకు దగ్గరవుతుంటే కోడూరులో మాత్రం మద్యం బెల్ట్ షాపుల వలన బడుగు జీవుల సంసారాలు బజారున పడుతున్నాయి. దానికి కారణం ప్రభుత్వ విధానాలో లేకపోతే ఎక్సైజ్ శాఖకు అందే మామూళ్లో అర్థం కావడం లేదు. ఇక్కడ అందరూ హీరోలే ఎవరిని అడిగినా మాకు రాజకీయ నాయకులు తెలుసు, పై అధికారులు తెలుసు అంటూ మాటల చాటున ఏం చేసిన కనిపించదునుకుంటున్నారు.అని ధైర్యంగా ఉదయాన్ని మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు.అధిక ధరలకు మద్యం విక్రయించి మందుబాబులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఉదయం మద్యం షాపులు తెరవకముందు ఒకరేటు, రాత్రి మద్యం షాపులు మూసివేసిన తరువాత ఒక రేటు నిర్ణయించి బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యం బాబులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో, కౌంటింగ్ సమయంలో, ఆగస్టు 15న, అక్టోబర్ 2న తదితర ప్రభుత్వ సెలవు దినాలలో కూడ బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మకాలు దొడ్డిదారిన విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తుంటారు.సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ నిబంధనలు జాంతానై అందిన కాడికి కళ్ళు మూసుకుని జేబులు నింపేయ్ అంతే వాళ్ళు చేసేసుకుంటారు. తెల్లారక ముందే బెల్ట్ షాపులు తెరుచుకుంటే ఎవరికి ఏం నష్టం మామూళ్లు ఇచ్చుకో మద్యం అమ్ముకో ఇది రైల్వేకోడూరు లోని అధికారుల పరిస్థితి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మద్యం అమ్మకాలను ప్రభుత్వం పరిధిలోకి తీసుకువచ్చారు.ఆ విభాగంపై కొన్ని నియమ నిబంధనలను చేశారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మద్యం అమ్మకాలు సాగించాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆ సమయంలో జరిగిన మద్యం అమ్మకాల వివరాలను ఏ రోజుకు ఆరోజు సిబ్బంది ద్వారా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం చేరవేస్తున్నారు. అయితే ఎలా వీలవుతుందో ఏమో తెలియదు గానీ కోడూరులో మాత్రం తెల్లవారుజామున 5 గంటల నుంచి బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ టైంలో ఆకలైన వారికి అన్నం దొరకదేమో కానీ మద్యం బాబులకు మాత్రం అత్యంత ప్రియమైన మద్యం దొరుకుతుండడంతో అక్కడ వాతావరణమే వేరుగా మారిపోతున్నది. కోడి కూతతో మొదలయ్యే మద్యం విక్రయాలు అర్ధరాత్రి వరకు జరుగుతుంటాయని విమర్శలు వినపడుతున్నాయి. మా జీవితాలను నాశనం చేయడానికి ఉదయాన్నే మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాగుబోతులతో తమ సంసారాలు గుల్లయిపోతున్నాయంటూ మహిళలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఉదయాన్నే బెల్ట్ షాపులు ద్వారా మద్యం విక్రయాలు జరుగుతుంటే అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ విజిలెన్స్ అధికారులు రైల్వేకోడూరు పై ప్రత్యేకంగా ఉంచి మద్యం బెల్ట్ షాపుల పైన కఠిన చర్యలు తీసుకొని కార్మికుల కుటుంబాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-పీలేరు : స్థానిక మండలం లోని మేడికుర్తి జడ్పీ హైస్కూల్ నందు పూర్వ విద్యార్థుల కలయిక సమావేశం జరిగింది.ఈ సంద ర్భంగా 1976 - 77 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న టువంటి పూర్వపు విద్యార్థులు దాదాపు 25 మంది కలిసి ఆత్మీయ సమ్మేళనం మరియు పూర్వపు అనుభూతులను పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు పరిచయాలు కుటుంబ పరిచయాలు పూర్వపు స్థితిగతులు ప్రస్తుత పరిస్థితులపై ఒకరినొకరు సమాచారాన్ని అందిపుచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వపు చదువులు పూర్వపు క్రమశిక్షణ, ఉపాధ్యాయులపై గౌరవం భయము భక్తి, ఉన్నందువలన దాదాపు మా అందరి జీవితాలు బాగుపడ్డాయని, ఈరోజు మేమందరం కలుసుకున్నామంటే ఆ భగవంతుని కృప అని దీనినే మరెప్పుడు మర్చిపోకుండా తీపి గుర్తులుగా ఉంచుకొని ప్రతి ఒక్కరు కూడా ఉంచుకోవాలని కోరారు. ప్రస్తుత విద్యార్థులు కూడా ఉపాధ్యాయులను గురువులను గౌరవించి భక్తిశ్రద్ధలతో ఇష్టంతో చదివితే వారు అనుకున్న ఆనంద జీవితాన్ని పొందుతారని ఈ సందర్భంగా ప్రస్తుత విద్యార్థులకు సూచనగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలకు జేఎన్టీయూ విసి రాక

విశాలాంధ్ర-మదనపల్లి: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం వారు "కాంటెంపరరీ ప్రోగ్రెషన్, చాలెంజెస్ అండ్ ఇష్యూ ఇన్ మెటల్ 3 ప్రింటింగ్ టెక్నాలజీ " పై 5-రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. మిట్స్ కళాశాల మరియు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం అనంతపురం సంయుక్తంగా అధ్యాపకుల కు 19.06. 2023 నుండి 23.06.2023 వరకు ఈ ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహి స్తామన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కి అనంతపురంలోని జెఎన్‌టియు ఎ ఉపకులపతి ప్రొఫెసర్ జి. రంగా జనార్ధన విచ్చేయనున్నారని ఆయన అన్నారు.

34 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధి లోని చెన్నముక్కపల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 34 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వే కోడూరు, యర్రావారి పాలెం, కేవీ పల్లి, కలికిరి, కలకడ, గుర్రంకొండ , పెద్దమండెం, కదిరి, పులివెందు ల, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షల నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 34 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. అలాగే ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారికి సహాయంగా వచ్చిన వారికి కూడా భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్ భాష, కంటి వైద్యులు సురేష్ బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరు సూత్రాల అమలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యం:తులసిరెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ఆరు సూత్రాల అమలు ఒక్క కాంగ్రెస్ పార్టీకి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడి యా ఛైర్మన్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లె లో రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ అల్లా బకస్ సీఎల్పీ ఆధ్వర్యం లో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ వైకాపా నవరత్నాలు టిడిపి సూపర్ సిక్స్ పథకాలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు . ఈ మధ్యకాలంలో రాహుల్ గాంధీ జోడో యాత్ర లో భాగం గా ఆరు సూత్రాలు ప్రవేశపెట్టి ఇది అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తానని ప్రచారం చేశారు. దీనివల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు . కరెంటు తీగలు ముట్టుకుంటే షాక్ కొట్టడం సహజం కానీ వైకాపా పాలనలో కరెంట్ బిల్లు ముట్టుకుంటేనే షాక్ కొడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. గత నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ధ్వజమెత్తారు. బిజెపికి వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలు కీలుబొమ్మల లాగా వ్యవహరిస్తున్నాయన్నారు. అనంతరం విలేకరులు ఆరు సూత్రాలు అమలు కావడానికి సాధ్యమవుతుందా అని అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ వైకాపా, టీడిపి మాట చెప్తే అప్పులు చేసి వాగ్దానాలు నిలబెట్టుకోవాలన్నారు . అదే కాంగ్రెస్ పార్టీకి అమలు చేయడానికి కేంద్రం నుండి నిధులు వస్తాయని కాబట్టి మాట తప్పే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డీలిగేట్ ఎస్ఎండి గౌస్ ,గోల్డ్ అల్లా బకాష్ ,మన్సూర్ అలీ ఖాన్ ,ఖదీర్ ,నరసింహారెడ్డి ,రఫీ అమర్, ఉత్తన్నా ,వినయ్, శివ పాల్గొనడంతో పాటు వెంకటేశ్వర్లు, ఓబులేసు ,ఎం గంగాధర ,ఏ రమణ, రోశయ్య, ఆంజనేయులు ,వెంకటరమణ గంగయ్య ,రెడ్డయ్య లకు కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు.

భారత బ్యాంకింగ్ వ్యవస్థను దెబ్బతీసిన బీజేపీ

విశాలాంధ్ర-మదనపల్లె: దేశంలోని బ్యాంకులన్నీ కలిసి బీజేపీ ప్రభుత్వ పాలనలో (2014 నుంచీ డిసెంబర్ 2022 వరకూ) 12 లక్షల కోట్ల రూపాయల నష్టాలు చవిచూడటం ఆందోళనకరమైన విషయమని వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్ అన్నారు. 2016లో చిన్న నోట్లు రద్దు చేసి 2,000 రూపాయల పెద్దనోటును ప్రవేశపెట్టిననాడే భారతీయ ఆర్థిక వ్యవస్థ, బ్యాంకింగ్ రంగం కుదేలయ్యాయన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను నిర్మూలించి ప్రైవేటు కంపెనీల ఇ-వ్యాలెట్ డిజిటల్ బ్యాంకింగ్ పెంపొందించేందుకు ఒక పథకం ప్రకారం బీజేపీ వ్యవహరించిందన్నారు. గత 8 ఆర్థిక సంవత్సరాలలో (2014-2022) బ్యాంకుల ఎన్.పి.ఎ.లు (నాన్ పర్ఫార్మింగ్ అసెట్ - నిరర్థక ఆస్తులు) 66.5 లక్షల కోట్ల రూపాయలు చేరుకోవడం, ధనిక వ్యాపారుల 14.5 లక్షల కోట్ల రూపాయల రుణాలను రైటాఫ్ (రద్దు) చేయడం బీజేపీ ధనిక వ్యాపారుల పార్టీ అని చెప్పేందుకు రుజువులన్నారు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయల పెట్టుబడులను అదానీ కంపెనీ వంటి ప్రైవేటు కంపెనీలలో పెట్టించడం ఆ పార్టీ వ్యాపారుల ముద్దుబిడ్డ అని సూచిస్తోందన్నారు. బ్యాంకుల వద్ద రుణాలు తీసుకుని చెల్లించకుండా విదేశాలకు పారిపోయిన విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, లలిత్ మోదీ, మెహుల్ చోక్సి .. వంటి అనేక బడా వ్యాపారస్తులలో అత్యధికులు గుజరాత్ వ్యాపారస్తులు కావడం గమనించదగ్గ అంశమన్నారు. భాష, సంస్కృతుల ముసుగులో కొనసాగిస్తున్న విద్వేష రాజకీయాలను, ఆర్థిక దోపిడీని ప్రజలు గుర్తించి ఆ పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలన్నారు.

నా.. భవిష్యత్ భరోసా.. చంద్రన్నే

- ఆయనంటే నమ్మకం,విశ్వాసం,విధేయత
- అధినేత ఆదేశాలు,సూచనలు, శిరసావహిస్తా
- నారా కుటుంబంతోనే కడదాకా పయనం
- బీసీ నినాదంతోనే 2024 ఎన్నికలకు వెళ్తాం
- వర్గాలకు తావులేదు.. ఉన్నది ఒక్క బాబు వర్గమే
- రాజంపేట టిడిపి నాయకులు,
ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: నా.. భవిష్యత్ భరోసా.. శ్వాస.. ధ్యాస.. చంద్రబాబు నాయుడే, అధినేత అంటే గౌరవం, నమ్మకం. కడదాకా నారా కుటుంబంతోనే నా పయనం.నాకు నియోజకవర్గంలో వర్గాలు లేవు.అందరం చంద్రబాబు వర్గమే. సమన్వయంతో ముందుకు వెళ్లడమే నా నైజం.ఎవరు ఊహించని విధంగా పాదయాత్రకు సరికొత్త నిర్వచనం చూపించిన లోకేష్ నేటి తరానికి కలియుగ అభిమన్యుడు. బీసీ నినాదంతో ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ, అదే నినాదంతో వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాలలో పసుపు జెండాను ఎగరవేస్తాం. అన్నమయ్య జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలను,ఒక ఎంపీ స్థానాన్ని క్లీన్ స్వీప్ చెయ్యబోతున్నాం. అన్నమయ్య జిల్లాలో బీసీలకు ఇచ్చే మొట్టమొదటి సీటు రాజంపేట నియోజకవర్గంలోనే, అది కూడా తనకు అధినేత గిఫ్టుగా ఇస్తారన్న నమ్మకాన్ని నియోజకవర్గ సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యర్థి ఎంతటి వాడైనా తన వాక్చాతుర్యంతో చెమటలు పట్టించి పార్టీ అధ్యక్షుడిపై సంధిస్తున్న విమర్శలకు తనదైన శైలిలో జవాబు చెబుతూ, పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ చంద్రన్న మన్నలను పొందుతున్న చమర్తి జగన్మోహన్ రాజుతో విశాలాంధ్ర ప్రత్యేక ఇంటర్వ్యూ..

2019 ఎన్నికల్లో పార్టీ పరాభవం చవి చూసిన నాటి నుండి అధికార పార్టీ బెదిరింపులకు భయపడకుండా ద్వితీయ శ్రేణి నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ తనదైన శైలిలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి చమర్తి జగన్మోహన్ రాజు అని చెప్పడంలో సందేహం లేదు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఒకవైపు అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూనే మరోవైపు నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టతను పెంచేందుకు కృషి చేస్తున్నారు. విద్యావేత్తగా, రాజకీయ నేతగా నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సైనికుడిలా పనిచేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ కేంద్రంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇస్తూ వారి కుటుంబాలలో వెలుగులు నింపుతున్నాడు.

కలియుగ అభిమన్యుడుగా లోకేష్..

దేశ చరిత్రలో ఎవరు ఊహించని విధంగా నారా లోకేష్ పాదయాత్ర సాగుతోందని చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. పాదయాత్రలో అన్ని కులాలను, మతాలను, వర్గాలను, ప్రజలను ప్రత్యక్షంగా కలుస్తూ వారి సాధక బాధలను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సమయం కేటాయించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా వింటున్నట్లు చెప్పారు. పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందన కారణంగా విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు అధికార పార్టీ నేతలు ఎన్నో కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని సిద్ధవటం మండలంలో జరిగిన నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర తెలుగు తమ్ముళ్లలో రెట్టింపు జోష్ పెంచిందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లోకేష్ బాబుకు బ్రహ్మరథం పట్టారన్నారు.

బీసీ నినాదంతోనే 2024 ఎన్నికలకు..

బీసీ వర్గాలే వెన్నుముకగా తెలుగుదేశం పార్టీని ఆనాడు నందమూరి తారక రామారావు ప్రారంభించారని, వారి వెన్నుదన్నుతోనే పార్టీ గడిచిన 40 ఏళ్లగా ముందుకు వెళుతున్నట్లు చమర్తి అన్నారు. ఎన్టీఆర్ పెట్టిన పార్టీలో ఎప్పుడు బీసీలకు అగ్ర తాంబూలం లభిస్తుందన్నారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా బీసీలు టిడిపికి అండగా బలంగా ఉన్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కూడా రాజంపేట నియోజకవర్గ కేంద్రం నుండి టికెట్ ఆశించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే రాజంపేట అసెంబ్లీ కేంద్రం నుండి కచ్చితంగా పోటీ చేస్తానన్నారు. పార్టీలో వర్గాలకు తావు లేదని, అందర్నీ కలుపుకొని ముందుకు వెళుతున్నట్లు చెప్పుకొచ్చారు.

సంబంధం లేని వారు ఇళ్లు నిర్మించడం చట్ట రీత్యానేరం

- ప్రభుత్వ నిబంధనలు వదిలేసి కట్టుకోవడం ఎంత వరకు న్యాయం - స్థాయిలేని వారు విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదు - పీలేరులో భూకబ్జాలపై పోరాటం ఆగదు

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు శ్రీకృష్ణదేవరాయులు నూనెవిత్తుల పరిశ్రమలో ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘించి సంబంధంలేని వారంతా ఇండ్లు నిర్మించడం చట్టరీత్యానేరమని, టిడిపి శ్రేణులు విమర్శించాయి. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. పీలేరు పట్టణ,పరిసర ప్రాంతాల్లో విలువైన భూములు కబ్జాకు గురవుతున్నట్లు, వైసీపీ నాయకులు సంబంధంలేని వారికి, అనర్హులకు ఎంజాయిమెంటు స ర్టిఫికెట్ లు బోకస్ పట్టాలు ఇస్తున్నారని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆరోపించారన్నారు. కొంతమంది కేవీ పల్లి మండలానికి సంబంధించిన వైసీపీ నాయకులు తిరుపతి రోడ్డుమార్గం నూనెవిత్తుల పరిశ్రమ,ప్రభుత్వ ఆవరణలోఉండే లక్షలు విలువచేసే భూములు దర్జాగా కబ్జాలకు పాల్పడి ప్రశ్నిస్తే కొంచెం ఎగేసి కట్టుకొంటున్నాము అంతే అనడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. రెవెన్యూశాఖ నిబంధనలు ఉల్లంఘించి, ఎంపీ,ఎమ్మెల్యేల అండతో, రేషన్ కార్డులు,ఆధార్ కార్డులు అధికారుల సహాయంతో మార్చి విలువైన భూములు ఆక్రమించుకొని మా నాయకుడు టీడీపీ జాతీయనేత కిషోర్ కుమార్ రెడ్డి అక్రమాల్ని,భూకబ్జాల్ని నిలదీసి ఆరోపిస్తే ఆయన్ని స్థాయి మరచి సంబంధం లేని వారంతా విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఉమ్మడిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నాగిరెడ్డి కాలనీ ఆర్అండ్ బి బంగ్లా పరిసరాల్లోఅక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు మీరు సర్వేచేపించండి వెలికితీయండి అందుకు మేము సిద్ధంగా ఉన్నాము మీరు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఎవరి గురించి అయితే మీరు ఆరోపిస్తున్నారో వారంతా మీవెంటే ఉన్న వాస్తవాన్ని గ్రహించాలని హితవు పలికారు.పట్టణం,పట్టణ శివారుల్లో వైకాపా నాయకులు కబ్జాలకు పాల్పడిన మాట వాస్తవం ఇది ముమ్మాటికి నిజం మానాయకుడి మాటకు కట్టుబడి ఉన్నాం మేము ఏచర్చకైనా సిద్ధంకమీషన్లు

ఇచ్చారని అంటున్నారు ఎక్కడ చర్చపెట్టుకుందాం చెప్పండి అనవసరమైన ఆరోపణలు స్థాయి మరచి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మా నాయకుడు అన్యాయాన్ని,అక్రమాల్ని,భూకబ్జాల్ని ఎదురించండి అన్నారు ఆమాటకు కట్టుబడి ఉన్నాం పట్టణ ప్రాంత్తాల్లో జరిగే భూ కబ్జాలపై పోరాటం ఆగదని అన్నారు.మానాయకుడు కిషోర్ కుమార్ రెడ్డితో చర్చించి ఈభూకబ్జాల్ని పెద్దఎత్తున అడ్డుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి,మాజీ జడ్పీటీసీ మల్లెలరెడ్డి బాషా మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర బిసి సాధికార కమిటీ కార్యదర్శి పురం రామ్మూర్తి, మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమరనాధరెడ్డి, కొత్తపల్లిశ్రీనాధరెడ్డి, లక్ష్మీప్రసాద్,(చిన్న) నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు వసంతల రాజా, యల్లెల రెడ్డెప్పరెడ్డి,పొలిశెట్టి సురేంద్ర, బాబ్జిరెడ్డి,రాజంపేట పార్లమెంట్ సాధికార కమిటీ సభ్యులు గాండ్ల విజయ్ కుమార్,మైనార్టీ సీనియర్ నాయకులు జాఫర్, షౌఖత్, చాను, బుజ్జు, ఎస్సిసెల్ అధ్యక్షులు నగరిమడుగు సుభాష్, ఆర్టీసీగుట్ట మస్తాన్, వైన్స్ ఖాదర్, ఎర్రగుంట్లపల్లి అమరనాథరెడ్డి, శేఖర, గోవర్ధన్ రెడ్డి, మునేంద్ర, శివా నాయక్, అరటి కాయలశేఖర, ఎస్టీ నాయకులు రవీంద్ర నాయక్, రహంతుల్లా, వెంకటరమణా నాయక్, పాల్గొన్నారు.

సచివాలయం ఏఎన్ఎమ్స్ ను వేధించడం మానుకోవాలి

- పనిభారం ఆన్ లైన్ యాపులు తగ్గించాలి
- షరతులు లేని బదిలీల అవకాశం కల్పించాలి
-గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న (ఏఎన్ఎమ్స్) హెల్త్ సెక్రటరీస్ ను మెడికల్ ఆఫీసర్లు పంచాయతీ అధికారులు వేదించడం మానుకోకపోతే పోరా టం తప్పదని ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ జిల్లా ఇంఛార్జి పి.ఎల్ నరసిం హులు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం రాయచోటి లోని ఏఐటీయూసీ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అయినా మహిళా ఉద్యోగులను స్థానికంగా కొంత మంది మెడికల్ ఆఫీసర్లు పంచాయతీ అధికారులు వర్క్ చేస్తున్న కూడా చేయలేదని మెమోలు ఇస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సర్వ లో ఏఎన్ఎమ్స్ తో పాటు ఇతర ఉద్యోగులు పని చేయాల్సి ఉన్నా టార్గెట్ లు పేరుతో ఏఎన్ఎమ్స్ ను మాత్రమే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ,రూరల్ ప్రాంతాల్లో పాపులేషన్ ఎక్కువగా ఉండటంతో ఏఎన్ఎమ్స్ చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. చట్టబద్ధంగా ఏఎన్ఎమ్స్ కు ఇవ్వాల్సిన లీవులు కూడా ఇవ్వకుండా మెడికల్ ఆఫీసర్లు, చాలా ఇబ్బందులు పెడుతున్నారని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నెలలో నాలుగు సార్లు మాత్రమే నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఆన్ లైన్ యాపులు ఎక్కువగా ఉండటంతో ఏఎన్ఎమ్స్ అనారోగ్యాలకు గురౌతున్నారని తెలిపారు . ఏఎన్ఎమ్స్ కు ఫీల్డ్ వర్క్ కాబట్టి బయోమెట్రిక్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎమ్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూన్ 27న జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద జరిగే నిరసనలో జిల్లాలో ఉన్న ఏఎన్ఎమ్స్ అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య , వెంకటేష్, భాను,నిర్మల, ఉషారాణి, రాధా,సురేఖ, శ్రీవిద్య,నాగవేని,భారతి తదితరులు పాల్గొన్నారు

టిడిపి వైపు ముస్లిం మైనార్టీల చూపు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తారని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర భవిష్యత్తు కు చంద్రబాబు గ్యారెంటీ , మన రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం మైనార్టీలను ఉద్దేశించిన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది ముస్లిం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేసిందన్నారు.టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 2015-16 లో రూ.540 కోట్లు,2016 -17 లో రూ.710 కోట్లు,2017- 18 లో రూ.840 కోట్లు,2018-19 లో రూ.1140 కోట్ల నిధులు కేటాయించిందన్నారు.దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం యువతిల వివాహాలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చెల్లించిందన్నారు.విదేశీ విద్యోన్నతి పథకం ద్వారా ముస్లిం విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక శిక్షణలు ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే ఇమామ్ లకు గౌరవేతనం,రంజాన్ నెలలో ముస్లింలకు మైనార్టీలకు రంజాన్ తోఫా,చంద్రన్న పెళ్లి కానుక తో పాటు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన పేదలకు స్వయం ఉపాధి పొందుటకు తక్కువ వడ్డీ శాతంతో రుణాలు అందజేశామన్నారు.ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలి వారిని ఓటు బ్యాంకు చూసుకున్నారే తప్ప వారి అభివృద్ధికి,సంక్షేమానికి కృషి చేయలేదన్నారు.రాయచోటి నియోజకవర్గంలో ముస్లింలు అధికంగా ఉన్నారని వారి ఆర్థిక స్థితిగతులు పరిశీలించడానికి తాను ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వారికి ప్రభుత్వం ఎలాంటి సదుపాయాలు కల్పించాలి,ఇప్పటి వరకు ప్రభుత్వం ఏమి సహాయం చేసింది అనే విషయాలు కూలంకషంగా తెలుసుకుంటున్నట్లు రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు.రాయచోటి పట్టణంలో సుమారు రెండు నెలలు తాను ఇంటింటికి వెళ్లి రాష్ట్ర భవిష్యత్తు కు చంద్ర బాబు గ్యారెంటీ , మన రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మమేకమవుతున్నామన్నారు. చాకిబండ పంచాయితీ లో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి శూన్యం వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పంచాయితీ లో ఒక్క మీటర్ రోడ్ కూడా వెయ్యలేదని ,డ్రైనేజీ లు కూడ లేవని చంద్రబాబు ప్రవేశపెట్టిన మొదట విడత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎంతో ఆలోచన తో ముందు చూపుతో..ప్రకటించడం సంతోషకరం అని ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైసిపి ప్రభుత్వం పట్ల తీవ్ర విముఖత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లం నరసింహారెడ్డి, చాకిబండ గ్రామ అధ్యక్షులు అమానుల్లా, అల్లా బకాశ్, జయశంకర్, ఖాదర్ భాష, ఆర్షద్, చిన్నపరెడ్డి, మన్నేరు ,రమణ, ముబారక్ , జగ్గయ్య,, ఖదీర్, న్యమత్, రమణారెడ్డి, అమర్నాద్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ లు హరి అమర్నాద్ రెడ్డి , దేవగోపాల్ నాయుడు, చెన్నకృష్ణ రెడ్డి, బాసిత్ ఖాన్, నాగభూషణం,శివయ్య, వెంకటరమణ, రాజ, హనుమంతు నాయుడు, నాగేశ్వర రావు, రెడ్డెప్ప, వెంకటాద్రి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

బాల్యం.. బుగ్గిపాలు ..!

- కాగితాలకే పరిమితమైన బాల కార్మిక చట్టాలు
- ఇటుక బట్టీల్లో కాలిపోతున్న చిన్నారుల బతుకులు
- మెకానిక్ షెడ్లు, హోటళ్లల్లోనూ ఎక్కడ చూసిన వీరే
- బాల కార్మిక నిర్మూలనపై కనిపించని అవగాహన

విశాలాంధ్ర -రాజంపేట: నేటి బాలలే..రేపటి భావి భారత పౌరులు అన్న చాచాజీ మాటలు కార్యరూపం దాల్చడం లేదు. బలపం పట్టాల్సిన వయసులో బరువులు వెతుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపడుతు న్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఈ వ్యవస్థకు అంతం లేకుండా పోతుందనేందుకు ఈ ఇటుక బట్టీలే నిదర్శనం. ఎన్ని చట్టాలు ఉన్నా ఫలితం శూన్యం కావడంతో చిన్నారుల బాల్యం ఇటుక బట్టీల్లో కాలిపోతుంది. రాజంపేట పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి ఇటుక బట్టీలలో, భావన నిర్మాణరంగం, మెకానిక్ షెడ్లలో, పలు ఇతర పరిశ్రమల నిర్మాణ పనుల్లో బాల కార్మికులు దర్శనమిస్తుండడం గమనార్హం. మరో 20 రోజుల్లో పాఠశాలలు పున ప్రారంభించే సమయంలో అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత బాల కార్మికుల నిర్మూలనా చట్టం పట్ల శ్రద్ధ వహించకపోవడంతో చిన్నారులు బాల కార్మికులుగానే మిగిలిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట మండల వ్యాప్తంగా పదుల సంఖ్యలో నడుస్తున్న ఇటుక బట్టీలు, బ్రిక్స్ కేంద్రాలలో ఇదే మాదిరిగా బాల కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి.

రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేటలో బైపాస్ రోడ్డుకు ఆనుకొని చిన్న తరహా సిమెంట్ బ్రిక్స్ కేంద్రాలు, ఇటుక బట్టీలు కుప్పల కుప్పలుగా వెలిసాయి.ఒక్కో ఇటుక బట్టీలో 20 మంది వరకు కూలీలు ఇంచుమించు పనిచేస్తున్నారు. అందులో సగం మంది బాల కార్మికులే ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ఇటుక బట్టీలలో, సిమెంట్ బ్రిక్స్ కేంద్రాలలో 14 సంవత్సరాల లోపు వయస్సున్న చిన్నారులతో పనులు చేయిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.ఇటుక బట్టీలలో పనిచేసేవారు ఎక్కువ శాతం మంది ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారే. గ్రామీణ వాతావరణం నుంచి వచ్చిన ఈ కూలీలకు కుటుంబ ఆదాయం సరిగా లేక పిల్లలను కూడా పనులకు పంపిస్తుంటారు. ఈ పరిస్థితిని కొందరు తమకు అనుకూలంగా మలుచుకుని పిల్లలతో పనులు చేయించుకుంటూ ఖర్చులు తగ్గించుకుంటున్నారు. తక్కువ వేతనంతో ఎక్కువ పనులు చేయించుకుంటూ చిన్నారుల బాల్యంతో ఆడుకుంటున్నారు.ఏదైనా పనిలో పిల్లలను నియమించడం బాల కార్మిక చట్టం 1986 ప్రకారం క్రిమినల్ నేరం. పిల్లలతో ప్రమాదకరమైన పనులు చేయించడాన్ని రాజ్యాంగంలోని 24 అధికరణం సైతం వ్యతిరేకించింది. అయినా ఇటుక బట్టీలు, పరిశ్రమలలో పిల్లలతో పనులు చేయిస్తున్నారు.ఇటుక బట్టీల్లో బాల కార్మికులు పనులు చేస్తున్న విషయం స్థానిక అధికారులకు తెలిసినా పట్టించుకోక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు మామూలు మత్తులో జోగుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను గాలికి వదిలేసారని ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

మెకానిక్ షెడ్లు, హోటల్లోనూ వీరే..

రాజంపేట పట్టణంలో ఉన్నటువంటి మెకానిక్ షెడ్లలోనూ, హెూటళ్లల్లోనూ ఎక్కడ చూసినా వీరే దర్శన మిస్తున్నారు. గతంలో పలుమార్లు అధికారులు యజమాలకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఫలితం శూన్యం. ఉదయం నుండి సాయంత్రం వరకు శక్తికి మించి పని చేయడం వల్ల బాల కార్మికులు అనారోగ్యానికి గురవు తున్నారు. కొంతమంది యజమానులు సంపాదన లక్ష్యంగా పెట్టుకొని వీరి చేత వెట్టి చాకిరి చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజ లు కోరుతున్నారు.

అవగాహన చర్యలు లేవు..

బాల కార్మిక వ్యవస్థ పిల్లల జీవితాలను సామాజిక పరిస్థితులు తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫల మవు తున్నారు.బాల కార్మిక నిషేధం, చట్టాల గురించి యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం అధికార యంత్రాంగం పై ఉంది.ఇప్పటికైనా బాలల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్థానిక అధికారులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.పోలీసుల సహకారంతో అన్ని మెకానిక్ షెడ్లను,ఇటుక బట్టీలను తనిఖీ చేసి వాటిలో పనిచేస్తున్న బాల కార్మికులకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు.